**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ : 31.05.2017.**

# 'నవనిర్మాణ దీక్ష' సందర్భంగా ట్రాఫిక్ ఏర్పాట్లు

ది.02.06.2017న ఉదయం 9 గంటలకు 'నవనిర్మాణ దీక్ష' కార్యక్రమం విజయవాడ బెంజ్‌సర్కిల్ వద్ద జరుగును. కార్యక్రమానికి గౌ॥లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు హాజరవుతారు. ఈ కార్యక్రమం సందర్భంగా నగరంలోని మరియు విజయవాడ నందున్న బెంజ్‌సర్కిల్ మీదుగా ప్రయాణించే పలు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ఉండేందుకు ఈ క్రింద సూచించిన ట్రాఫిక్ మళ్ళింపులు చర్యలు మరియు పార్కింగ్ ఏర్పాట్లు చేయడమైనది. ఈ ట్రాఫిక్ మళ్ళింపులు ఆ రోజు (02.06.2017) ఉదయం 4.00 గంటల నుండి 12.00 గంటలకు వరకు జరుగుతుంది.

⇨ **బహిరంగ సభకు హాజరయ్యే ఆహుతులు/ప్రజల వాహనాల మళ్ళింపులు**

(1) పి.డబ్ల్యూ.డి. గ్రౌండ్ నుండి బెంజ్‌సర్కిల్ వైపు వెళ్ళు వాహనాలు హోటల్ డి.వి.మానర్ వరకు అనుమతించబడతాయి. అక్కడి నుండి సభాస్థలికి నడుచుకుంటూ చేరుకోవాల్సి ఉంటుంది. ఆహుతులను/ప్రజలను దింపిన వాహనాలు పార్కింగ్ కొరకు పి.బి.సిద్ధార్థ గ్రౌండ్‌లో గానీ సిద్ధార్థ అకాడమీలో గానీ సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో గానీ లేదా సిద్ధార్థ మహిళా కళాశాల గ్రౌండ్‌లో గానీ డి.వి.మానర్ వద్ద ఉన్న ట్రాఫిక్ పోలీస్ అధికారుల సూచన మేరకు పార్కింగ్ చేసుకోవాలి.

(2) బందరు రోడ్డుపై మచిలీపట్నం నుండి వచ్చే వాహనాలు ఎన్.టి.ఆర్. సర్కిల్ వరకు అనుమతించబడతాయి. అక్కడి నుండి ప్రజలు సభాస్థలికి నడుచుకుంటూ చేరుకోవాలి. వారి వాహనాలను పంటకాలువ రోడ్డులో గానీ దానికి అనుబంధమైన రోడ్లలో ఖాళీ ప్రదేశాల్లో రోడ్డుకు ఒక ప్రక్కగా పార్కింగ్ చేసుకోవాలి. అవసరాన్ని బట్టి హై స్కూల్ ఆవరణలో వాహనాలను పార్కింగ్‌కు అనుమతించడం జరుగుతుంది.

(3) గుంటూరు వైపు నుండి జాతీయరహదారి మీదుగా వచ్చే వాహనాలను ఫకీరు గూడెం జంక్షన్ వరకు అనుమతించబడతాయి. అక్కడి నుండి సభాస్థలికి ప్రజలు నడుచుకుంటూ చేరుకోవాల్సి ఉంటుంది. ఈ వాహనాలను 'యూ'టర్న్ తీసుకొని స్క్యూ బ్రిడ్జి మీదుగా కృష్ణలంక కట్ట ఫీడర్ రోడ్డు మరియు దూరదర్శన్ క్వార్టర్స్‌కు ఆనుకుని ఉన్న ఖాళీ స్థలం నందు పార్కింగ్ చేసుకోవాలి.

(4) గన్నవరం నుండి జాతీయరహదారి మీదుగా విజయవాడ వచ్చే వాహనాలను నిర్మలా కాన్వెంట్ జంక్షన్ వరకు అనుమతించడం జరుగుతుంది. అక్కడి నుండి ప్రజలు సభాస్థలికి నడుచుకుంటూ చేరుకోవాలి. వారి వాహనాలను నిర్మలా కాన్వెంట్ ఆవరణలో పార్కింగ్ చేసుకోవాలి. వాహనాలు ఎక్కువగా ఉంటే మేరీస్టెల్లా కళాశాలలో పార్కింగ్‌కు అనుమతించడం జరుగుతుంది. ***(మిగతా 2వ పేజీలో...)***

## ➩ భారీ వాహనాలు మరియు లారీల మళ్ళింపులు

అన్ని భారీ వాహనాలు మరియు లారీలను ది.02.06.2017న తెల్లవారు జామున 4 గంటల నుండి 12 గంటల వరకు ఈ క్రింది సూచించిన విధంగా మళ్ళించడం జరుగుతుంది.

(1) **విశాఖపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:-**

ఎ) దేవరపల్లి - సత్తుపల్లి - తల్లాడ - ఖమ్మం - సూర్యాపేట మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

బి) హనుమాన్ జంక్షన్ నుండి నూజివీడు-విస్సన్నపేట-కల్లూరు-వైరా-మరియు ఖమ్మం మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

సి) హనుమాన్ జంక్షన్ - నూజివీడు-మైలవరం- ఇబ్రహీపట్నం మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

(2) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా విశాఖపట్నంకు వెళ్ళే వాహనాలను:-**

ఎ) హైదరాబాద్ - సూర్యాపేట- ఖమ్మం - తల్లాడ -సత్తుపల్లి - దేవరపల్లి మీదుగా విశాఖపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

బి) హైదరాబాద్- సూర్యాపేట - ఖమ్మం -వైరా- కల్లూరు- విస్సన్నపేట- నూజివీడు- హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

సి) హైదరాబాద్- ఇబ్రహీపట్నం -మైలవరం- నూజివీడు - హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

(3) **విశాఖపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా చెన్నైకు వెళ్ళే వాహనాలను:-**
హనుమాన్ జంక్షన్ నుండి గుడివాడ-పామర్రు-చల్లపల్లి-అవనిగడ్డ-బాపట్ల - ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించడం జరుగుతుంది.

(4) **చెన్నై వైపు నుండి విజయవాడ మీదుగా విశాఖపట్నంకు వెళ్ళే వాహనాలను:-**
ఒంగోలు- త్రోవగుంట - బాపట్ల - అవనిగడ్డ - చల్లపల్లి- పామర్రు - గుడివాడ- హనుమాన్ జంక్షన్ మీదుగా విశాఖపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

(5) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా చెన్నైకు వెళ్ళే వాహనాలను:-**
నార్కెట్‌పల్లి - నల్గొండ - మిర్యాలగూడ - పిడుగురాళ్ళ - అద్దంకి - మేదరమెట్ల - ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించడం జరుగుతుంది.

(6) **చెన్నై వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:-**
ఒంగోలు -మేదరమెట్ల - అద్దంకి -పిడుగురాళ్ళ -మిర్యాలగూడ - నల్గొండ - నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

*(మిగతా 3వ పేజీలో...)*

(7) **గుంటూరు వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:-**
గుంటూరు- సత్తెన పల్లి -పిడుగురాళ్ళ -మిర్యాలగూడ - నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

(8) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా గుంటూరు వెళ్ళే వాహనాలను:-**
నార్కెట్‌పల్లి - మిర్యాలగూడ - పిడుగురాళ్ళ - సత్తెనపల్లి మీదుగా గుంటూరుకు మళ్ళించడం జరుగుతుంది.

(9) **మచిలిపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా చెన్నైకు వెళ్ళే వాహనాలను:-**
మచిలిపట్నం -పామర్రు- చల్లపల్లి- అవనిగడ్డ - బాపట్ల - ఒంగోలు మీదుగా చెన్నైకు మళ్ళించడం జరుగుతుంది.

(10) **చెన్నై వైపు నుండి విజయవాడ మీదుగా మచిలిపట్నంకు వెళ్ళే వాహనాలను:-**
ఒంగోలు- బాపట్ల - అవనిగడ్డ -చల్లపల్లి- పామర్రు మీదుగా మచిలిపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

(11) **మచిలిపట్నం వైపు నుండి విజయవాడ మీదుగా హైదరాబాద్‌కు వెళ్ళే వాహనాలను:-**
మచిలిపట్నం -పామర్రు- హనుమాన్ జంక్షన్ నుండి నూజివీడు-విస్సన్నపేట-కల్లూరు-వైరా- ఖమ్మం - సూర్యాపేట మీదుగా హైదరాబాద్‌కు మళ్ళించడం జరుగుతుంది.

(12) **హైదరాబాద్ వైపు నుండి విజయవాడ మీదుగా మచిలిపట్నంకు వెళ్ళే వాహనాలను:-**
హైదరాబాదు - సూర్యారావుపేట - ఖమ్మం -వైరా -కల్లూరు - విస్సన్నపేట - నూజివీడు- హనుమాన్ జంక్షన్ -పామర్రు మీదుగా మచిలిపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.

⇨ **వాహనదారులకు/ప్రజలకు సాధరణ సూచనలు**

☆ ఏలూరు నుండి పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు వచ్చే వాహనాలను రామవరప్పాడు రింగ్ మీదుగా ఏలూరు రోడ్డు - పోలీస్ కంట్రోల్ రూం మీదుగా పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు మళ్ళించడం జరుగుతుంది.

☆ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుండి ఏలూరు వచ్చే వాహనాలను పోలీస్ కంట్రోల్ రూం మీదుగా ఏలూరు రోడ్డు - రామవరప్పాడు రింగ్ మీదుగా ఏలూరుకు మళ్ళించడం జరుగుతుంది.

☆ మచిలీపట్నం నుండి పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు వచ్చే వాహనాలను తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా మళ్ళించి ఎనికేపాడు - రామవరప్పాడు రింగ్ - ఏలూరు రోడ్డు - పోలీస్ కంట్రోల్ రూం మీదుగా పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు మళ్ళించడం జరుగుతుంది.

*(మిగతా 4వ పేజీలో...)*

- ✯ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుండి మచిలీపట్నం వచ్చే వాహనాలను పోలీస్ కంట్రోల్ రూం మీదుగా ఏలూరు రోడ్డు – రామవరప్పాడు రింగ్ –ఎనికేపాడు – తాడిగడప 100 అడుగుల రోడ్డు మీదుగా మచిలీపట్నంకు మళ్ళించడం జరుగుతుంది.
- ✯ గుంటూరు నుండి పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు వచ్చే వాహనాలను వారధి – కృష్ణలంక రోడ్డు మీదుగా పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు మళ్ళించడం జరుగుతుంది.
- ✯ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుండి గుంటూరు వచ్చే వాహనాలను పండిట్ నెహ్రు బస్టాండు – కృష్ణలంక రోడ్డు – వారది మీదుగా గుంటూరు మళ్ళించడం జరుగుతుంది.
- ✯ హైదరాబాదు నుండి పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు వచ్చే వాహనాలను ఇబ్రహింపట్నం – గొల్లపూడి బైపాస్ – సితార సెంటర్ – సి.వి.ఆర్.ఫ్లై వోవర్ – వై.వి.రావు ఎస్టేట్ – పైపులరోడ్డు – సింగ్‌నగర్ ఫ్లైవోవర్ – మీసాలరాజారావు బ్రిడ్జి – స్వర్ణపాలెస్ – పోలీస్ కంట్రోల్ రూం మీదుగా పండిట్ నెహ్రూ బస్టాండ్‌కు మళ్ళించడం జరుగుతుంది.
- ✯ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుండి హైదరాబాదు వెళ్ళే వాహనాలను పండిట్ నెహ్రు బస్టాండు –పోలీస్ కంట్రోల్ రూం – కాళేశ్వరరావు మార్కెట్ – చిట్టినగర్ – సితార సెంటర్ –గొల్లపూడి బైపాస్ – ఇబ్రహింపట్నం మీదుగా హైదరాబాదు మళ్ళించడం జరుగుతుంది.

కావున ది.02.06.2017న 'నవనిర్మాణ దీక్ష' కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ అవాంతరాలు, ప్రజలకు ఇబ్బందులు సాధ్యమైనంత కనీస స్థాయిలో ఉండేందుకు గాను చేపట్టిన ట్రాఫిక్ మళ్ళింపు చర్యలను నగర ప్రజలందరు గమనించి పోలీస్ శాఖకు సహకరించగలరని మనవి.

**పోలీస్ కమీషనర్,**
**విజయవాడ సిటీ.**